తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
11 ఏప్రిల్ 2024
పేజీలు : 08

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



### కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

### ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి

మెదక్ బ్యూరో ఏప్రిల్ 10 (జనం సాక్షి) జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు రెవెన్యూ) అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ (2023-24) ధాన్యం కొనుగోళ్ల సజావుగా నిర్వహించాలన్నారు. హవేలీ ఘనపూర్ మండలంలోని శమ్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుదవారం పరిశీలించారు.



మిగతా4లో

## పిట్టలవాడ సమస్యలు పరిష్కరించండి

### బోరు,మురికి కాలువ శుభ్రం చేయాలని వినతి



**తూప్రాన్ ఏప్రిల్ 10(జనం సాక్షి):**
పిట్టల వాడలు తాగునీరు లేక అండర్ గ్రౌండ్ డ్రైనేజీని శుభ్రం చేయకపోవడంతో రోడ్డెక్కిన మురికి నీరుతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామ ఆమ్లెట్ గ్రామమైన పిట్టలవాడలో సుమారు 150 నుండి 200 మంది ఇండ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు. వీరు ఉదయం కూలి పనులకు ఇతర పనులకు వెళ్లి సాయంత్రం వస్తుంటారు గత ఆర్నెల్లుగా బోరు రిపేర్ అయినా పట్టించుకునేవాడు లేరని దీనితో దూరం నుంచి నీరు తెచ్చుకున్నట్లు వారు తెలిపారు. నల్లాల నుండి నీరు రోజు బిందెను నీళు మాత్రమే వస్తున్నాయని ఏమాత్రం సరిపోవని అన్నారు. కుటుంబ అవసరాలకు ఉన్న ఒకే ఒక బోరు కాలిపోయి మూడు నెలలు అవుతున్న మాజీ సర్పంచ్ వార్డు సభ్యులకు అధికారులకు సెక్రటరీకి తెలిపిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు చెబుతున్నారు. 4లో..

## ఎడవెల్లిలో తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)**
నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలంలోని ఎడవెల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఎడవెల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ పంచాయితీ కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులు, గ్రామ పెద్దలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు తమ గ్రామంలో బోర్లల్లో నీళ్లు ఇంకిపోతున్నాయని, నీటి సమస్య తీవ్రమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని కలెక్టర్‌కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ గ్రామ



మిగతా4లో

చెరువు వద్ద రెండు రోజుల్లో కొత్తగా బోరు వేయించీ ఆ నీటిని గ్రామంలోని ఓహెచ్ఆర్ ట్యాంక్‌కు పంపింగ్ చేసి ఇంటింటికి నీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు.

## కోర్టులో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి



### పోర్ట్ ఫోలియో జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కోర్టులో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ నారాయణపేట బార్ అసోసియేషన్ సభ్యులు బుధవారం హై కోర్టులో జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జువ్వాడ శ్రీదేవిని కలిసి విన్నవించారు.కోర్టులో చాలా పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలిపారు. ముందుగా జడ్జికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.వెంటనే స్పందించి ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు.జడ్జిని కలిసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్,ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాకార్యదర్శి చెన్నారెడ్డి ఉన్నారు.

# గోవర్ధనగిరి గ్రామం నుండి వీపనగండ్ల మీదుగా రవాణా వ్యవస్థను పునరుద్ధరించండి

- సిపిఎం పార్టీ మండల నాయకులు సి.హెచ్ వెంకటయ్య, ఆశన్న
- డిప్యూటేషన్ పైన వెళ్లిన ఉపాధ్యాయులను తిరిగి వీపనగండ్ల పాఠశాలకు కేటాయించండి
- మంత్రి జూపల్లికి వినతి పత్రం అందజేసిన మండల సిపిఎం పార్టీ నాయకులు

**వీపనగండ్ల, ఏప్రిల్ 10 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల కేంద్రానికి రాష్ట్ర ఎక్సైజ్ పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు వీపనగండ్ల మండల కేంద్రాల్లో పర్యటించారు. పర్యటన సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మంత్రి జూపల్లి కి పలు సమస్యల పైన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు జక్కుల ఆశన్న, సిహెచ్ వెంకటస్వామి మాట్లాడుతూ.. గోవర్ధనగిరి నుండి వీపనగండ్ల మీదగా బస్సు సౌకర్యం కల్పించాలని, నిర్మాణంలో ఉన్న రహదారి బ్రిడ్జిని వెంటనే పూర్తి చేసి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు మరియు అంబులెన్స్ సౌకర్యం లేనందున బ్రతికే అవకాశం ఉన్న ప్రాణాలు కోల్పోతున్నారని అందుకే వెంటనే అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత ఉందని దీనివలన విద్యార్థులకు సరైన బోధన జరగడం లేదని, అదేవిధంగా కొందరు ఉపాధ్యాయులు డిప్యూటేషన్ పైన మీద వేరే పాఠశాలకు వెళ్తున్నారని తెలిపారు. దీనివలన నిరుపేద విద్యార్థులు విద్యకు దూరం కావాల్సి వస్తుందని అన్నారు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, సి.సి రోడ్లు డ్రైనేజీ పనులు కూడా వేయించాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయాల పైన స్పందించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో అన్ని మంచి రోజులు వస్తాయని త్వరలోనే గోవర్ధనగిరి గోపల్ దీన్నే వీపనగండ్ల మీదుగా త్వరలోనే బస్సులు పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ రైతుబంధు అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, వైఎస్ వెంకటయ్య, నక్క విష్ణు, వెంకట్ రెడ్డి, భరత్, పాము రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టిఫిన్ సెంటర్ గోపాల్ ఆకస్మిక మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 10 (జనం సాక్షి)**

టిఫిన్ సెంటర్ గోపాల్ గుండెపోటుతో ఆకస్మికంగా చెందడం చాలా బాధాకరమైన విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి విచారం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం కుటుంబ సభ్యులను పరామర్శించి గోపాల్ మృతి దేహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ పరామర్శలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వనపర్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, నాయకులు సత్యశీల రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గం తొలి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా గోండ రఘుపతి

**అల్లాదుర్గం మార్చి 10 (జనం సాక్షి)**



మండల కేంద్రమైన అల్లాధుర్గం లోని రేణుక మాతా దేవాలయం వద్ద నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని బుధవారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొండ రఘుపతి, ఉపాధ్యక్షులుగా వీరేందర్, రమేష్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, కోషాదికారిగా వెంకట్ రామ్ సలహా దారులుగా పాపయ్య శివకుమార్, కార్యవర్గ సభ్యులుగా శేఖర్, సాయిలు వెంకట్, శంకర్, నరేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

## ముస్లిం సోదర, సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రహిమొద్దిన్

**దౌల్తాబాద్ ఏప్రిల్ 10(జనం సాక్షి)**



ఈద్–ఉల్–ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు దౌల్తాబాద్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీమొద్దీన్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. ఈ పవిత్ర మాసం దీక్షలు, ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ పండుగ మాన వాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ వారిదిన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. మరో సారి ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రామన్న జన్మదిన వేడుకలు

### మహనీయుల మాసంలో పుట్టడం నా అదృష్టం

**వీపనగండ్ల ఏప్రిల్ 10 (జనం సాక్షి)**



తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ జన్మదిన వేడుకలను, పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్న చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాదిగ మాట్లాడుతూ...మహనీయులు జన్మించిన ఏప్రిల్ నెలలో, తను కూడా జన్మించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ సమిష్టిగా ఉండి మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. తన పుట్టినరోజు వేడుకలను చేపట్టిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు ఉపాధ్యాయులు దయ్యాపు రాముడు, మీసాల శరత్, దయ్యాపు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు విలేకరులు, సూర్యనారాయణ, శశిధర్ గౌడ్, సీనియర్ నాయకులు బాలీశ్వరయ్య, గడ్డల మద్దిలేటి, దయ్యాపు రాఘవేంద్ర, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు గడ్డల రాముడు, పాము నాగులు, మీసాల గంగూలి, గడ్డమీది రాముడు, మీసాల సహదేవుడు, దయ్యాపు కురుమయ్య, దయ్యాపు రవివర్మ, దయ్యాపు రాము, మీసాల రాజశేఖర్, మీసాల పాల్, మొలకలపల్లి రాజు, మొలకలపల్లి పరుశరాముడు, బండారి విష్ణు, మొలకలపల్లి రాధాకృష్ణ, గణేష్, శివ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



### మల్దకల్ వైద్యాధికారిని డాక్టర్ స్వరూపరాణి

**మల్దకల్ ఏప్రిల్ 10 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లాలోని రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నడంతో ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు ఇటుక బట్టి నిర్మాణ కూలీలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని మల్దకల్ వైద్యాధికారిని డాక్టర్ స్వరూపరాణి సూచించారు. బుధవారము మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 43 డిగ్రీల ఉష్ణోగ్రత పెరుగుతున్నడంతో గ్రామాలలో ప్రజలు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకపోవడం మంచిదని, అత్యవసర పరిస్థితులలో వెళ్లాల్సి వస్తే గొడుగు,సన్ గ్లాసెస్, చెప్పులు ధరించాలని ఆమె అన్నారు. చెమట ద్వారా నీరు బయటకు ఎక్కువ మొత్తంలో వెళ్ళిపోతున్నది. కావున ఓఆర్ఎస్, నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరిపాలు త్రాగాలని ఆమె పేర్కొన్నారు. గర్భిణీలు పసిపిల్లలు వృద్ధులు గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, వారు ఎక్కువ జాగ్రత్తలు ఉండాలన్నారు. వడదెబ్బ లక్షణాలు.. వాంతులు తలనొప్పి, అలసట, కండ్లు తిరగడం లక్షణాలు ఉంటాయన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడలో తీసుకొని రావాలి, తడిగుడ్డతో తుడివాలని ఓఆర్ఎస్, నీరు మజ్జిగ తాపాలని, బట్టలు బిగుతుగా ఉంటే వదులుగా చెయ్యాలని, తర్వాత 108 కాల్ చేయాలన్నారు. ఇప్పటివరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు వందరోజుల ఉపాధి హామీ కూలీలకు బిల్డింగు కట్టేవారు కూలీలకు పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ తెలిపారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం చేయవద్దని ఆయన స్పష్టం చేశారు.

**మద్దతు ధరకే విక్రయించాలి**

రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కేంద్రాలకు తరలించాలని సూచించారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు టోకెన్లు ఇవ్వాలని, దాని ప్రకారం కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్ల నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని అదనపు వెంకటేశ్వర్లు వెల్లడించారు. టార్పాలిన్లు ,తూకం వేసే యంత్రాలు ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం చూసే మెషిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల అధికారులు బ్రహ్మ రావు, హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

## టోర్నమెంట్‌ను ప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

బాలానగర్ ఏప్రిల్ 10 (జనం సాక్షి)

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిల్ రెడ్డి అన్నారు. ఈ నెల 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పెద్దరేవల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేజ్ వాలీబాల్ టోర్నమెంటు ను బుధవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. అంబేద్కర్ లాంటి మహనీయుల జయంతి వేడుకలను పురస్కరించుకొని విభజన సంఘాలు టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు అధిరమణ రెడ్డి,



వెంకట్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, యాదయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు కొండకళ్ళ విష్ణువర్ధన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు, వాలీబాల్ ప్లేయర్స్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

మెదక్ బ్యూరో ఏప్రిల్ 10 (జనం సాక్షి)

పవిత్ర రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ మాసంలో భక్తిప్రపత్తులు, ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని క్రమశిక్షణలతో ఉపవాస దీక్షలు కొనసాగించారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రత్యేకమైన 'గంగ జమునా తెహజీబ్'గా పరిఢవిల్లాలని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు.



# ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించడంలో మీడియా పాత్ర కీలకమైనది

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 10 (జనంసాక్షి)

పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించ డంలో మీడియా పాత్ర చాలా కీలకమైందని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాల్లో జర్నలిస్టులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల్లో మీడియా పాత్ర గురించి వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఆర్వో సీతారాం మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో మీడియా పాత్ర చాలా కీలకమైందని, జర్నలిస్టులందరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎవరైనా నియమావళి ఉల్లంఘిస్తే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన కీలక బాధ్యత మీడియాపై ఉంది అన్నారు. ఎన్నికల్లో మీడియా ప్రతినిధులు ఎలాంటి



వార్తలు రాయాలనే దానిపై కీలక సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు దృష్టికి వస్తే సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఎఫ్ఎస్టీ, ఎస్ ఎస్ టీ సహ ఇతర టీంల విధి విధానాల గురించి కూడా జర్నలిస్టులకు సవివరంగా తెలియజేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం కోసం పత్రికల్లో ఇచ్చే ప్రకటనలపై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) నిఘా పెడుతోందని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషియల్ మీడియాల్లో వెలువరించే ప్రతి పెయిడ్ న్యూస్‌ను కమిటీ పరిశీలిస్తుంది అని తెలిపారు. అంతే కాక ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలకు సర్టిఫికేషన్ (ధ్రువీకరణ) జారీ చేసే ప్రక్రియను ఈ కమిటీ నిర్వర్తిస్తుందని, దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోపు ఆయా ప్రకటనలకు సర్టిఫికేషన్ ఇస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులకు సంబంధించి వెలువరించేటి కథనాల్లో పెయిడ్ న్యూస్‌ను కమిటీ సభ్యులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశానికి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, తదితరులు హాజరయ్యారు.

# పిట్టలవాడ సమస్యలు పరిష్కరించండి

మొదటి పేజీ తరువాయి..

గత ఆరు నెలలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీని సఫాయి కార్మికులు శుభ్రం చేయకపోవడంతో డ్రైనేజీలో చెత్త పడి మురికి నీరు రోడ్డుపైకి రావడంతో నడవడానికి ఇబ్బందులు పడుతున్నామని దీనితో దోమలు ఎక్కువై అనారోగ్యానికి గురవుతున్నామని చెప్పారు. వెంటనే గ్రామ సెక్రటరీ స్పెషల్ అధికారులు సంబంధిత అధికారులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీని శుభ్రం చేయాలని బోర్ మరమ్మతి చేసి నీటి వచ్చేలా చేయాలని పిట్టల వాడ కాలనీవాసులు శేఖర్, కౌసల్య, కళావతి, పద్మ కోరుతున్నారు.

# ఎడవెల్లిలో తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి..

అయితే గ్రామంలో కొంత మంది మోటార్లు పెట్టి నీటిని పట్టుకుంటున్నారని, దానివల్ల మిగతా నివాసాలకు నీటి సరఫరా జరగడం లేదని, ఇకపై మోటార్లు పెట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇదిలా ఉండగా తమ గ్రామంలో నెలకొన్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, కాచ్ వార్ గ్రామం వద్ద ఒక సంప్ హౌస్ ను నిర్మించి, అక్కడి నుంచి మిషన్ భగీరథ నీటిని గ్రామానికి సరఫరా చేయాలని గ్రామ పెద్దలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ విషయంపై కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులతో అక్కడికక్కడే చర్చించి వారం రోజుల్లో సంప్ హౌస్‌ను నిర్మించి అక్కడి నుంచి గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సంప్ హౌస్ నిర్మించే వరకు చెరువు వద్ద కొత్త బోరు డ్రిల్లింగ్ చేసి ఆ నీటిని గ్రామ ప్రజలకు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం కాచ్ వార్ వద్ద సంప్‌ను నిర్మించాలని ప్రతిపాదించిన స్థలాన్ని మిషన్ భగీరథ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎంపీడీఓ, తహశీల్దార్, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులకు సన్మానం..

చేర్యాల ఏప్రిల్ 10 (జనం సాక్షి):

కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షులుగా కొమ్ము రవి, చేర్యాల పట్టణ అధ్యక్షునిగా మంచాల చిరంజీవులు ఇటీవల ఎన్నికైన సందర్భంగా బుధవారం చేర్యాల మండల కేంద్రంలో శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చెవిటి లింగం, ముస్త్యాల తార యాదగిరి, నీలం సన్ని, ఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఎండి హైమద్, బోయిని రాజు, మెంటె ఉపేందర్, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఘనపురం వెంకటేష్, సుధాకర్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..

చేర్యాల ఏప్రిల్ 10 (జనం సాక్షి) :

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బుధవారం చేర్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, మాజీ కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ ఆడెపు చంద్రయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు తడక లింగం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, కాటం శ్రీనివాస్, ఎండి. జహురుద్దీన్, నీలం సన్నీ, మైనార్టీ నాయకులు బడేమియా, ఖాజా, నవాజ్, నాగుల వెంకటేశం, దూడం వెంకట్, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జనంసాక్షి
సంగారెడ్డి సిద్దిపేట జోగులాంబ గద్వాల వనపర్తి నారాయణపేట నాగర్ కర్నూల్
గురువారం 10 ఏప్రిల్ 2024


# బిజెపి స్పోక్స్ పర్సన్‌గా ఎడ్ల బాలవర్ధన్ గౌడ్

**బాలానగర్ ఏప్రిల్ 10 (జనం సాక్షి)**

భారతీయ జనతా పార్టీ స్పోక్స్ పర్సన్‌గా సీనియర్ నాయకులు ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ ను నియమించినట్లు భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కోసం ఎంతో కష్టపడినా బాల వర్ధన్ గౌడ్ ను పార్టీ అధిష్టానం గుర్తించి పదవిని కట్టబెట్టిందని , ఆయన ఈ పదవికి న్యాయం చేస్తారని శ్రీనివాస్ రెడ్డి ఆశాభవం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన బిజెపి స్పోక్స్ పర్సన్ ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు . బుధవారం బాలవర్ధన్ గౌడ్ "జనం సాక్షి"తో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజల అభివృద్ధి కోసం



అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని, ఆ పథకాలే దేశంలోని బిజెపి ఎంపీ అభ్యర్థుల గెలుపుకు దోహదపడతాయని ఆయన తెలిపారు. హిందువుల చిరకాల స్వప్నం అయోధ్య రామ మందిర నిర్మాణం వందల ఏళ్లుగా వివాదంలో ఉంటే నరేంద్ర మోడీ హయాంలో రామ మందిరాన్ని నిర్మించడం చరిత్రపుటల్లో లిఖించదగ్గ విషయం అన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా , దేశాన్ని రక్షించే సత్తా , దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే సత్తా , ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నేత దేశంలో ఒక నరేంద్ర మోడీ మాత్రమే ఉన్నారని, దేశ ప్రజలు మూడోసారి నరేంద్ర మోడీని ప్రధాన చేయాలని తహతహలాడుతున్నారని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం పటిష్టంగా ఉండాలంటే కేంద్రంలో తప్పకుండా బిజెపి ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందని, అందుకు పార్టీలకతీతంగా ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని బాలవర్ధన్ గౌడ్ కోరారు. తనకు స్పోక్స్ పర్సన్ గా పదవి రావడానికి సహకరించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కు , జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డికి, తదితర నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా బాలవర్ధన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



## కారు చీకట్లో మగ్గుతున్న గ్రామస్తులు

**కృష్ణ ఏప్రిల్ 10 (జనం సాక్షి)**

మండలం గుడెబల్లూర్ గ్రామంలో గత రెండు సంవత్సరాల నుండి వీధి దీపాలు వెలగక నిరంతరం చీకటిలో గ్రామ ప్రజలు ఎంతో ఇబ్బంది ఎదురు కుంటున్నారు.రాత్రి వేళలో బయట తిరగాలంటే విష సర్పాల బెడదతో బయటకు రాలేక భయాందోళనలకు గురవుతున్నారు. జాతీయ రహదారిపై హైమాస్ట్ లైట్ లెక రోడ్ ప్రమాదాలు జరుగుతున్నాయి.ఇట్టి సమస్య గురించి పలుమార్లు సంబంధిత ఎంపీడీవోకి ఎన్నోసార్లు మొర పెట్టుకున్న కూడా ఫలితం శూన్యం ఉంది. ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ పాలనలో కూడా వారిని ఎన్నో సార్లు గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదని విన్నవించుకున్న సంబంధిత జిల్లా పంచాయతీ అధికారులకు మీ సమస్యను తెలియజేశానని ఇట్టి సమస్యను త్వరలో పరిష్కరిస్తున్నారని ఎంపిడివో జానయ్య తెలియజేశారు.



## అరుణమ్మ గెలుపు ఖాయం

### ఓబీసీ మొర్చా రాష్ట్ర నాయకులు కెంచే

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్ లో బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ ఎంపీగా గెలవడం ఖాయమని రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయాయకులు కెంచే శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం నారాయణపేట మండలం కోటకొండ పార్టీ కార్యాలయంలో జరిగిన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ముచ్చటగా మూడో సారి నరేంద్రమోడీ ప్రభుత్వం రవడానికి ఈ రోజు దేశంలో అన్ని సర్వేలు చూపిన విధంగా బిజెపి ప్రభుత్వం అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తుందని చెపుతున్నాయన్నారు.దానికి దేశంలో గూడ అటువంటి వాతావరణం కనిపిస్తున్నదన్నారు..దీనికి కారణం గత పది సంవత్సముల మోడీ పాలన దేశంలో ఎక్కడ ఎలాంటి అల్లర్లు జరుగలేదనీ దేశంలో ఎటువంటి స్కాంలు జరగలేదనీ ఉత్తరభారత దేశమే కాదు దక్షిణ భారత దేశంలో కూడా బిజెపి అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకుంటుందని తెలిపారు. ఐతే ఈ సారి నరేంద్రమోడీ ప్రభుత్వంలో పాలమూరు బిజెపి ఎంపీ గెలుపొందాలని దానికి ప్రజల స్పందన పూర్తిగా బిజెపి వైపు ఉందని దానికి కార్యకర్తలు సైనికుల్లా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్యాట మోహన్, యువమోర్చ మండల నాయకులు వేపుర్ రవి, బొక్కి బాలరాజు,ఎనుగొండ రాజు, సాకలి నవీన్,కొంగరి రాములు, సాక ప్రవీణ్, సాకలి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక నమాజ్ కోసం ముస్తాబవుతున్న ఈద్గాలు

**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 10(జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ ముస్లింల పవిత్ర రంజాన్ మాసం బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ముగిసింది. గురువారం రంజాన్ పండుగ ఉంటుందని ఈదుల్ ఫితర్ ప్రత్యేక నమాజ్ కోసం ఈద్గా ల వద్ద ఏర్పాట్లు జరుగుతున్నాయని ముస్లిం మత పెద్దలు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డున గల ఈద్గా వద్ద మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎండ వేడిని తట్టుకునే విధంగా పెండాల్స్, షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర, తూడుకుర్తి, పెద్దాపూర్ తదితర గ్రామాలలో సైతం ఈద్గాలను ముస్తాబు చేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద గురువారం ఉదయం 9 గంటలకు ప్రత్యేక నమాజ్ ఉంటుంది. వేసవి ప్రభావం వల్ల ఉదయం 9 గంటల లోపే ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజుల కోసం నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. నమాజ్ కోసం వచ్చే భక్తులు వేసవి తాపం దృష్టిలో పెట్టుకొని సమయపాలన పాటించాలని కోరుతున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా టిపిఆర్‌టియు జెండా ఎగరవేయడం నాకెంతో ఆనందం

### తెలంగాణ పిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు జి. హర్షవర్ధన్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

నాడు సమైక్యాంధ్ర రాష్ట్రంలో సమైక్యాంధ్ర పాలకులకు తొత్తులుగా వ్యవహరిస్తూ తెలంగాణ ఉద్యమానికి తూట్లు పొడుస్తున్న సందర్భంలో 2011 ఏప్రిల్ 9వ తేదీన ఏర్పడిన మొట్టమొదటి తెలంగాణ ఉపాధ్యాయ సంఘమే టిపిఆర్‌టియు అని టి పిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం మహబూబ్ నగర్ లో ఆయన 'జనం సాక్షితో మాట్లాడుతూ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టిపిఆర్‌టియు సంఘం జెండాను ఆవిష్కరించడం నాకెంతో ఆనందంగా ఉందని, నా జన్మ ధన్యమైందని ఆయన పేర్కొన్నారు. స్థాపించిన అనతి కాలంలోనే ఉపాధ్యాయ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి ఉద్యోగ, నిరుద్యోగుల సమస్యలపై కూడా పోరాడి , పోరాడుతున్న ఏకైక సంఘం స్థాపించి 13 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం రాష్ట్రంలోని 31 జిల్లాల కార్యవర్గ సభ్యులు తమ తమ జిల్లా కార్యాలయాల్లో, కార్యాలయాలు లేని చోట తమ తమ సొంత ఇండ్ల మీద టిపిఆర్‌టియు సంఘం జెండాను ఆవిష్కరించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. సంఘం ఈ స్థాయికి రావడానికి మీరందరు చేస్తున్న కృషి నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.



అనివార్య కారణాలవల్ల వనపర్తి, సిద్దిపేట జిల్లా లలో జెండా ఎగరవేయలేకపోవడం జరిగిందన్నారు. సంఘం మధ్యలో ఏర్పడిన ఒడిదుడుకుల తర్వాత సంఘ పటిష్టతకు ఎనలేని కృషి చేస్తున్న ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ , వర్కింగ్ ప్రెసిడెంట్ మంచి రెడ్డి ఆనంతరెడ్డిల ఆధ్వర్యంలో ఉగాది పండుగ ఉన్న సంగం జెండా ఎగరేసినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఉపాధ్యాయుల సమస్యల పట్ల, ఆయా జిల్లాల్లో సంఘం పటిష్టంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రజలు గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**మఖ్తల్ ఏప్రిల్ 10 (జనం సాక్షి)**

ఉట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద జట్రం గ్రామంలో ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రజలకు పోలీస్ కళాబృందం సభ్యులు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి, గుట్కా మద్యపానం మొదలవాటుకి దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు సేవించడం వల్ల అనారోగ్య కారణాల పాలవుతారని మరియు ఆర్థికంగా కుటుంబాలు దెబ్బతింటాయని, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం అవుతాయని కావున ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పెద్దలు, పోలీసు సిబంది, కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.